క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

వెల్దండ: మండలంలోని తుంకిబండతండాకు చెందిన వద్యావత్ కిషన్‌నాయక్‌కు సీఎంఆర్ ఎఫ్ ద్వారా రూ.46వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు శనివారం కల్వకుర్తిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లబ్ధిదారుడికి చెక్కు అందజేశారు. ప్రభుత్వ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ, నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షుడు అంజనేయులు, నాయకులు చంద్రశేఖర్, అనిల్, మహేష్, చందు, రఘు తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

వెల్దండ: మండలంలోని పెద్దాపూర్‌లో నిర్మిస్తున్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి శనివారం మాజీ ఉపసర్పంచ్ ఎర్రయ్య రూ. 5వేలను విరాళంగా అందజేశారు. బైరాపూర్‌లో నిర్మిస్తున్న మడేలయ దేవాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన తిరుగుడు రాజు రూ.50వేలు, మెండే రమేష్ రూ.10వేలు, మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ రూ.5వేలు, అరవింద్ రూ.5వేల చొప్పున విరాళాలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నెంటరాజు, వీరారెడ్డి, అంజన్‌కుమార్, యాదయ్య, ప్రసాద్, కృష్ణమాచారి, తదితరులు ఉన్నారు.

ఘనంగా బీఎల్‌ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

మన్ననూర్: బహుజన లెఫ్ట్ పార్టీ (బీఎల్‌ఎఫ్) 7వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎలిమినేటి శ్రీశైలం హాజరై ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు తమ మనుగడ కోసం ఉచిత పథకాలను ప్రవేశపెడుతూ ప్రజలను సోమరులుగా మార్చుతోందని ఆరోపించారు. ఉచిత విద్య, వైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎంఎం గౌడ్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు పంబలి బాలస్వామి, సుందరయ్య, బుగ్గన్న, రేష్మ, సరోజ, సునీత, ప్రమీళ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా అర్హులను ఎంపిక చేయాలి

పెద్దకొత్తపల్లి: ఇటీవల గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులనే ఎంపిక చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పరశురాముడు కోరారు. శనివారం ఎంపీడీఓ నాగేందర్‌కు ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా అర్హులను గుర్తించాలన్నారు. అనర్హులను ఎంపిక చేస్తే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకటయ్య, సుధాకర్ రావు, శివ, రాము, బాలకృష్ణ, విజయ్, విష్ణు, భాస్కర్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

కొల్లాపూర్: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకే అందించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. శనివారం నాయకులు సందు రమేష్, కడ్తాల కృష్ణ, కాడం శ్రీనివాస్ లు కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రైతుభరోసా, ఆత్మీయభరోసా పథకాలు అర్హులకు అందేలా చూడాలని కోరారు. పథకాల అమలులో అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో కాశీపురం మహేష్, ఇరగదిండ్ల పరమేష్, మద్దిలేటి, శివకృష్ణయాదవ్ తదితరులు ఉన్నారు.

సంగారెడ్డికి తరలిన సీపీఎం నాయకులు

కొల్లాపూర్: సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన సీపీఎం రాష్ట్ర మహాసభలకు శనివారం కొల్లాపూర్ నుంచి ఆ పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంత పోరాటాలు చేస్తున్న పార్టీ సీపీఎం మాత్రమేనన్నారు. తారాసింగ్, సలీం, దశరథం, ఈశ్వర్, బాలపీరు, రాజు, బాలునాయక్ ఉన్నారు.

కల్వకుర్తి రూరల్: సంగారెడ్డిలో నిర్వహిస్తున్న సీపీఎం మహాసభలకు కల్వకుర్తి నుంచి ఆ పార్టీ నాయకులు తరలివెళ్లారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆంజనేయులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పరశురాములు, మల్లయ్య, బాలయ్య, మల్లారెడ్డి, తాండ్ర శ్రీను,యాదయ్య తదితరులు ఉన్నారు.

మంత్రి జూపల్లి కృష్ణారావు వైఖరి స్పష్టం చేయాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: ఏదుల–దిండి ఎత్తిపోతల పథకంపై మంత్రి జూపల్లి కృష్ణారావు వైఖరి స్పష్టం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల్‌నరసింహ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు నష్టం చేకూరే విధంగా నిర్ణయాలు తీసుకోవడం బాధకరమన్నారు. ఒకవైపు ఎస్‌ఎల్‌బీసీ పనులను మొదలుపెడతామని ప్రకటిస్తూ మరొకవైపు పాలమూరు–రంగారెడ్డి నుంచి నీళ్లు తీసుకుపోవడం ఇక్కడి రైతాంగానికి తీవ్ర నష్టం చేకూరుతుందన్నారు. ప్రభుత్వం ఈ విషయంపై పునరాలోచన చేయాలన్నారు.



కల్వకుర్తి సీహెచ్‌సీలో ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యులు, సిబ్బంది..



వెల్దండలో ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు..



తాడూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

ఓటుతోనే సుపరిపాలన

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా శనివారం జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఓటు ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ప్రజలతో ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు.

■ ఓటుతోనే సుపరిపాలన సాధ్యమని ఆర్డీఓ శ్రీను నాయక్ పేర్కొన్నారు. కల్వకుర్తి తహసీల్దార్ కార్యాలయం ఎదుట జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ర్యాలీ పాలమూరు చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం ప్రజలతో ఓటుహక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా పట్టణంలోని సీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇబ్రహీం, డిప్యూటీ తహసీల్దార్ కవిత, ఆస్పత్రి సూపరింటెండెంట్ శివరాం, వైద్యుడుయశోదబాయి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాబీదేవ్‌తో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

■ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని ఆర్డీఓ మాధవి అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు వివిధ కళాశాలలు, పాఠశాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

■ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది తహసీల్దార్ కిరణ్మయి అన్నారు. తాడూరు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, డీటీ మహ్మద్ అలీ, విద్యుత్ ఏఈ శ్రీరాములు, సిబ్బంది శ్రీధర్ రెడ్డి, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తి ర్యాలీలో పాల్గొన్న ఆర్డీఓ శ్రీనునాయక్, తహసీల్దార్ తదితరులు



చారకొండలో..

■ పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో జాతీయ ఓటు హక్కు దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఓటుహక్కుపై ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ జేకే మోహన్, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రమేష్ నాయక్, ఎంపీడీఓ నాగేందర్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

■ కొల్లాపూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్లకార్డులు ప్రదర్శించారు. విద్యార్థులు ఓటు ప్రతిజ్ఞ చేశారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సి.రమేష్‌కుమార్, అధ్యాపకులు విష్ణు ఉన్నారు.

■ వెల్దండ మండల కేంద్రంలో నాయకులు, యువకులు, అధికారులు ప్రధాన వీధుల గుండార్యాలీ నిర్వహించి అంబేడ్కర్ చౌరస్తాలో ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ కార్తీక్‌కుమార్, ఎస్‌ఐ కురుమూర్తి, డీటీ వెంకటరమణ, నాయకులు భూపతిరెడ్డి, వెంకటయ్యగౌడు, మోతీలాల్ నాయక్, పుల్లయ్య, ఎర్రశ్రీనుముదిరాజ్, హమీద్ , తిరుపతిరెడ్డి, భరత్‌గౌడు, ఎంఈఓ చంద్రుడు, ప్రిన్సిపాల్ శ్రీధర్, యువకులు తదితరులు ఉన్నారు.

■ లింగాల పలు పాఠశాలల విద్యార్థులు ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. తహసీల్దార్ పాండునాయక్, డిప్యూటీ తహసీల్దార్ పట్టాభి, ఎంఈఓ బషీర్ అహ్మద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

■ కోడేరు మండల కేంద్రంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ తీసి బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించారు. తహసీల్దార్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్, మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాఘవేందర్, డిప్యూటీ తహసీల్దార్ జయలక్ష్మి, ఆర్‌ఐలు సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

■ మన్ననూర్ అంగన్‌వాడీ కేంద్రం ఎదుట ఓటరు దినోత్సవంలో ఉమామహేశ్వర ఆలయం పాలక మండలి డైరెక్టర్ సంబు శోభ, ఏసీడీపీఓ కమల హాజరయ్యారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మావతి, జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

■ చారకొండలో ర్యాలీ నిర్వహించి ఓటు హక్కుపై తహసీల్దార్ సునీత అవగాహన కల్పించారు. సీనియర్ సిటిజన్ ఓటర్లను సన్మానించారు. డీటీ విద్యాధర్ రెడ్డి, ఆర్‌ఐలు భరత్ గౌడ్, రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ రాజు, సిబ్బంది శ్రీను, శివ, తేజశ్రీ, పుమతమ్మ, తదితరులు ఉన్నారు.

కాల్వ నిర్మాణ పనులకు శంకుస్థాపన

నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలోని అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కాల్వ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. అదే విధంగా పట్టణంలోని సంత బజారులో ఉన్న జామియ మసీదు పనులను ప్రారంభించారు. కౌన్సిలర్ సుల్తాన్, జక్క రాజు, కావలి శీను, నరసింహరెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ నిరంజన్, కౌన్సిలర్ నిజాం మత పెద్దలు హబీబ్, ఖాదర్, జహంగీర్, అనీష్ తదితరులు పాల్గొన్నారు.

శనేశ్వరుడికి ప్రత్యేక పూజలు

బిజినేపల్లి: నందివడ్డెమాన్ శనేశ్వరాలయంలో జ్యేష్ఠాదేవి సమేత శనేశ్వరుడికి శనివారం తిలతైలాభిషేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే భక్తులు పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు గవ్వమఠం విశ్వనాథశాస్త్రి, అర్చకులు శాంతికుమార్, ఉమామహేశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

కల్వకుర్తి: మండల పట్టణ మహిళా యువజన విభాగం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం అట్టహాసంగా నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షుడిగా గంధం ప్రసాద్, కార్యదర్శిగా జూలూరు వెంకటేష్, కోశాధికారిగా ఆకుతోట రవి కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కొండూరు కృష్ణయ్యలను మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ ప్రమాణ స్వీకారం చేయించారు. పట్టణ మహాసభ అధ్యక్షులు, మహిళా విభాగం అధ్యక్షురా ప్రమాణ స్వీకారం చేశారు.

క్రీడా దుస్తులు వితరణ

చారకొండ: గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని జూపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల 6వ తరగతి విద్యార్థులకు గాంధీజీ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు వరం జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు.

వేరుశనగ క్వింటా రూ.6630

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు శనివారం 181 మంది రైతులు 193 క్వింటాళ్ల వేరుశనగను తీసుకొచ్చారు. అత్యధికంగా క్వింటాకు రూ.6,630 ధర పలికింది. మధ్యరకం రూ.5, 700, తక్కువగా రూ.5,002 ధర వచ్చింది. ధరల తగ్గుదలపై రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామని మార్కెట్ సెక్రెటరీ భగవంతు తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేశాం



కొల్లాపూర్: మున్సిపాలిటీని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేశామని మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్యానాగరాజు, వైస్ చైర్‌పర్సన్ మహిమూదాబేగంఖాదర్‌పాషాలు అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గం చివరి సమావేశం నిర్వహించారు. ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనుల గూర్చి వివరించారు. మున్సిపల్ నిధులతో పట్టణంలోని కొనసాగుతున్న ప్రగతి పనుల గూర్చి చర్చించారు. అనంతరం బ్రహ్మకుమారీస్ సంస్థకు చెందిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్‌తో పాటు కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు చెందిన కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్



తాడూరు: విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఐతోలు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచ్ ఇందుమతి, నరసింహారెడ్డి దంపతుల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ సమకూర్చారు. ఈ మేరకు పాఠశాలలో శనివారం ఎంఈఓ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రతిరోజు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను శ్రద్ధగా చదువుకొని ఉన్నతస్థానంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమేష్, అంబేడ్కర్ సంఘం నాయకుడు ఐతోలు లక్ష్మయ్య, ఉపాధ్యాయులు ఎంఏ అలీం, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

ఆముదం సాగుతో లాభాలు



ఆముదంపంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త నళిని

బల్మూర్: ఆముదం సాగుతో తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చని పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డా.నళిని పేర్కొన్నారు. మండలంలోని రామాజిపల్లిలో రైతు ఆవుల తిరుపతయ్య 16 ఎకరాలలో సాగు చేసిన హైబ్రీడ్స్ ఐసీహెచ్- 5 (కస్టర్) అండ్ ఐసీహెచ్ -66(కస్టర్) రకం ఆముదం పంటను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంట మార్పిడిని అలవర్చుకోవాలన్నారు. ఆముదంలో ఎకరాకు సుమారుగా రూ. 50వేల వరకు లాభాలు ఆర్జించవచ్చన్నారు. మండలంలో చెన్నారం, రామాజిపల్లి గ్రామాల్లో రైతులు చుక్కారెడ్డి, తిరుపతయ్యలు ఆముదం పంటలు సాగు చేయగా అవి కోత దశలో ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు. ఆముదం పంటకు కోతులు, అడవి పందుల బెడద కూడా ఉండదని వివరించారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచించిన మందులను పిచికారీ చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు దివ్యారాణి, డా. మాధురి, కార్యదర్శి బాలగౌడ్, క్షేత్ర రైతులు గోవర్ధన్, చుక్కారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం



అమ్రాబాద్ అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అమ్రాబాద్: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. అమ్రాబాద్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ రహదారుల భద్రత మాసోత్సవం, ఓటరు దినోత్సవం నిర్వహించారు. మండల కేంద్రంలో డీఎస్పీ శ్రీనివాస్‌తో కలిసి ఎమ్మెల్యే ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం డిగ్రీకళాశాల, మండలంలోని మాధవానిపల్లిలో పల్లెదవాఖాన, అంగన్‌వాడీ కేంద్రం నూతన భవనాలకు శంకుస్థాపన చేశారు. ఆరు గ్యారంటీ పథకాలు అర్హులందరికీ అందిస్తామన్నారు. కార్యక్రమంలో సీఐ శంకర్‌నాయక్, ఎస్‌ఐ రజిత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరినారాయణగౌడ్ తదితరులు ఉన్నారు.

■ మన్ననూర్‌లోని వేణుగోపాలస్వామి ఆలయం ముందుభాగంలో ఉన్న పబ్బతి ఆంజనేయస్వామి ఆలయం పునర్నిర్మాణ పనులను ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రారంభించారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా ఆలయం నుంచి శ్రీశైలం ప్రధాన రహదారి వరకు సీసీ రోడ్డుకు రూ. 5 లక్షలు, అంగన్‌వాడీ భవనానికి రూ. 5 లక్షలు, ఆంజనేయ స్వామి ఆలయానికి రూ. 3 లక్షలు చొప్పున మంజూరు చేసి పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఆంజనేయస్వామి ఆలయ పునరుద్ధరణ కమిటీ అధ్యక్షుడు సైదులు, పాలక కమిటీ సభ్యులు సంబు శోభ, హన్మంత్‌రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

■ చారకొండ మండల కేంద్రం నుంచి రాంపురం, సారంబండ తండా నుంచి దోంతులగుట్ట తండా వరకు, అదేవిధంగా రామచంద్ర పురం గేట్ నుంచి గ్రామం వరకు రూ.11.50 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ భూమి పూజ చేసి ప్రారంభించారు. మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ జెడ్పీటీసీలు వెంకట్‌గౌడ్, భీముడు నాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు వెంకటయ్య యాదవ్, కార్యదర్శి మహేందర్, మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్, తదితరులు ఉన్నారు.

రూ.273 కోట్లతో అభివృద్ధి పనులు

మన్ననూర్: అచ్చంపేట నియోజకవర్గంలో రూ. 273 కోట్లతో బీటీ రోడ్లు, పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడుతునట్లు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మన్ననూర్‌లోని అటవీశాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజక అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి నిధులు కేటాయించారన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నుంచి రూ.27.5 కోట్లు, ఎంఆర్‌ఆర్ నిధుల నుంచి మరో రూ. 20 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. గ్రామసభలు విజయవంతం కావడంతో సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు బంగారు రాజు నర్సిహ్మా, తుల్యానాయక్, శ్రీనివాసులు, రవి పాల్గొన్నారు.

లక్ష తులసీ అర్చన

బిజినేపల్లి: మండలంలోని వట్టెం వేంకటేశ్వరస్వామికి శనివారం లక్ష తులసీ అర్చన కార్యక్రమం ప్రధాన అర్చకుడు ప్రసాద్‌స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక సభ్యులు సందడి ప్రతాప్‌రెడ్డి, కొర్ర చంద్రారెడ్డి, గుబ్బ సత్యనారాయణ, దెంది కృష్ణారెడ్డి, భరత్, చెన్న కృష్ణారెడ్డి, వికాస తరంగిణి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పదవులు లేకున్నా ప్రజల్లోనే ఉండాలి



మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి టౌన్: పదవులు లేకున్నా ప్రజల్లోనే ఉండాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ సత్యం అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాలకవర్గ చివరి కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రజాజీవితంలో వారికి సేవలు అందించేందుకు రాజకీయ పదవులు ఒక అవకాశం లాంటివని, అలాంటి సమయాన్ని పూర్తిగా ప్రజల కొరకే వినియోగించాలన్నారు. సమావేశంలో పలు అంశాలకు సంబంధించిన అజెండా అంశాలను ఆమోదించారు. అనంతరం కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యుల పదవీకాలం ఆదివారంతో ముగియనుండటంతో వారిని శాలువా, జ్ఞాపికలతో ఎమ్మెల్యే సత్కరించారు. సమావేశంలో వైస్ చైర్మన్ షాహెద్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, కమిషనర్ మహమూద్ షేక్, ఏఈ షబ్బీర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చారకొండ: మండలంలోని గోకారంలో అనారోగ్యంతో కిన్నెర ఎల్లమ్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు రూ.10 సమకూర్చారు. ఈ మేరకు శనివారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుల బాధిత కుటుంబసభ్యులకు నగదు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కొండల్, అల్లాజి, రవి, శ్రీను, రషీద్, సాయి, వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.


హత్యకేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

ఉప్పునుంతల: మండలంలోని పూర్యానాయక్ తండాలో రెండు రోజుల కిందట రామావత్ దామ్లానాయక్‌ను హత్యచేసిన కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసి శనివారం కోర్టులో హాజరుపర్చారు. ఒకరు మైనర్ కావడంతో జువైనల్ కోర్టులో హాజరపర్చినట్లు ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు స్టేట్ హోంకు తరలించినట్లు పేర్కొన్నారు. మరో నిందితుడు రామావత్ రామాంజనేయులును అచ్చంపేట కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

సారా స్థావరాలపై దాడులు

వెల్దండ: మండలంలోని కొత్రతండా, రాచూర్‌తండా, కలిమిరాలతండా, క్రషర్ మిల్లుతండాల్లో ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా కల్వకుర్తి ఎక్సైజ్, మహబూబ్‌నగర్ టాస్క్‌ఫోర్స్ టీం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సారా తయారు చేస్తున్న స్థావరాలను గుర్తించి ధ్వంసం చేశారు. మొత్తం 300 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి నాలుగు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా ఫిబ్రవరి 15వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకటొరెడ్డి, డీటీఎఫ్ సీఐ కవితారెడ్డి, సిబ్బంది మహేష్, మాధవి, ఏలియా ఉన్నారు.

కొనసాగిన రైతుల ఆందోళన



కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో వేరుశనగకు గిట్టుబాటు ధర కల్పించాలని రెండు రోజులుగా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌లో వేరుశనగ ధరను అమాంతం తగ్గించడాన్ని నిరసిస్తూ శుక్రవారం హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. అధికారులు నచ్చచెప్పడంతో ఆందోళన విరమించారు. శనివారం ఉదయం రైతులు మార్కెట్ యార్డులో పోగయ్యారు. కొద్దిసేపు రేట్ల విషయంపై చర్చించుకున్నారు. అనంతరం మార్కెట్ చైర్మన్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. వేరుశనగకు క్వింటా రూ. 7వేల ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే రైతులతో చైర్మన్ సంజీవ్ యాదవ్, వైస్ చైర్మన్ పండితరావు చర్చలు జరిపారు. శుక్రవారం వచ్చిన రేటు ప్రకారం రైతులకు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారు. రూ. 4వేల నుంచి రూ. 5వేల ధర పలికిన వేరుశనగకు అదనంగా రూ. 300, రూ. 5వేల నుంచి రూ. 6 వేల ధర పలికిన వేరుశనగకు రూ. 200, రూ.6 వేల పైగా ధర పలికిన వేరుశనగకు రూ. 150 అదనంగా చెల్లించాలని ట్రేడర్లతో జరిపిన సమావేశంలో నిర్ణయించారు. దీనిపై కొంతమంది రైతులు అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ నిర్ణయం నచ్చని కొంతమంది రైతులు రీటెండర్‌లో పాల్గొన్నారు.